# ఓటర్లకు అండగా బీజేపీ 'ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లు'

- జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సహాయ కేంద్రాల ఏర్పాటు
- బీజేపీ రాష్ట్ర నాయకుడు తాంద్ర వినోద్‌రావు ముందడుగు

**కొత్తగూడెం జూలై 14 (తెలంగాణ వాణి ప్రత్యేక కథనం)**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షించాలనే లక్ష్యంతో బీజేపీ రాష్ట్ర నాయకుడు తాంద్ర వినోద్‌రావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్ ప్రక్రియను రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్నారనే ప్రచారం జరుగుతున్న సమయంలో ప్రజలకు అండగా ఉండాలనే ఆలోచనతో జిల్లా నాయకులను సమన్వయ పరిచి హెల్ప్ డెస్క్ ల ద్వారా అర్హులైన ఏ ఒక్కరి ఓటు గల్లంతు అవ్వకుండా ఉండేలా చూడాలని జిల్లాలోని పట్టణ కేంద్రాలతో పాటు మారుమూల పల్లెల్లో కూడా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు తాంద్ర వినోద్ రావు. ఈ హెల్ప్ డెస్క్‌ల ద్వారా ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు నింపడం, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడం, డిజిటలైజేషన్ ప్రక్రియపై మార్గనిర్దేశం చేయడం, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పు, పేర్ల తొలగింపు వంటి అంశాల్లో సహాయం అందిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా తాంద్ర వినోద్‌రావు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలు గడువు ముగిసేలోపు తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు పూర్తి చేసుకోవాలని సూచించారు. తెలంగాణ క్రాంతి మాట్లాడుతు జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు



హెల్ప్ డెస్క్‌ల ద్వారా ప్రజలకు నిరంతర సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, అందరికి ఉపయోగపడేలా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసిన తాంద్ర వినోద్ రావు కు జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.







